## నగర పంచాయితీ కార్యాలయము - సత్తుపల్లి

కమీషనర్, నగర పంచాయితీ, సత్తుపల్లి వారి ఉత్తర్వులు

ఉపస్థితి: ............ d

ఎల్.ఎస్. నెం. 08/2016 ............ తేది: 26/04/2016

బి.ఎ. నెం. 76/2016

శ్రీమతి మహెలా బుష్రా బేగం

w/o మీర్ లియాఖత్

విషయము :- G+1 భవనం ............ కట్టడపు నిర్మాణమునకు అనుమతి

రిఫరెన్స్ :- మహెలా బుష్రా బేగం w/o మీర్ లియాఖత్

ఇచ్చుకున్న 20/04/2016 ............ తేదిగల అర్జీ.

ఆర్డరు :

1965 సంగిర ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షన్ 212, 213ల క్రింద స్థలము ఆమోదము, కట్టుబడి అనుమతి శ్రీ/శ్రీమతి మహెలా బుష్రా బేగం w/o మీర్ లియాఖత్ ............ గారికి ఈ దిగువ వివరింపబడిన షరతులతో నెం. బిల్డింగు / మొదటి అంతస్థు కట్టుకొనుటకు / పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

1. కట్టడము ఇందు వెంట జతపరచిన ప్లానులో వివరింపబడిన ప్రకారము కొలతల ప్రకారము సహజమైన గట్టి నేల నుండి సరియైన పునాదితో కట్టవలెను.
2. ఇంటిలోని నేల బాగుగా గుప్పించుగాని, నావరాళ్ళు పరచిగాని సమీపమునున్న వీధికు రోడ్ మీది సూచ్చమునకు 0.5 మీటర్ల ఎత్తు చేయవలెను.
3. 2 మీటర్ల ఎత్తుకు మించని ప్రహరి గోడ తప్ప కట్టడములోని ఏ భాగమైనను వీధి అంచునకు 1.5 మీటర్ల లోపుగాని లేక మీది అంచునకున్న బిల్డింగు లైనుకున్నా మధ్య భాగములోగాని కట్టరాదు. గేటు తలుపు వీధిలోనికి చొచ్చుకొని తిరిగి ఉండరాదు. ప్రతి బిల్డింగునకు వీధి మధ్యభాగమునుండి 6.5 మీటర్లకు తక్కువగాని దూరం ఉండవలెను.
4. నివేశము యొక్క మొత్తము విస్తీర్ణములో మూడవ వంతు కంటె తక్కువగాని స్థలము ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలి పెట్టవలెను. కట్టడము వెనుక వట్టు సదరు కట్టబడునకు చెందిన జాగాలో ఒకవైపు నుండి దానికి ఎదురుగా వున్న రెండవ వైపునకు 3 మీటర్ల వెడల్పు ఖాళీగా ఉంచవలెను.
5. ఇంటి ఎత్తు అడుగు నేల నుండి గూలము క్రిందవరకు 2.5 మీ॥ పై ఎత్తుకు తక్కువగా ఉండకూడదు.
6. గోడలకు తేమ ఎక్కకుండా చేయుటకై ఇంటినేల మట్టముపై 1/2 అడుగు పైన అన్ని గోడలకు నావరాళ్ళ వరుస అర్ధముగా గోడ వెడల్పున ఉండవలెను లేక సిమెంటు మలామా చేయించవలెను.
7. నివాసయోగ్యమగు ప్రతి గది యొక్క వెలుపలి గాలి తగులునట్టి ద్వారము యొక్కయు కన్నా గవాక్షములు గాని) ఇతర కిటికీల యొక్కయు మొత్తం విస్తీర్ణము అడుగు నేల విస్తీర్ణములో నవ వంతునకు తక్కువ ఉండరాదు.
8. నివాసయోగ్యమగు ప్రతి గదియొక్క లోపలి విస్తీర్ణము 9 చ॥మీ లకు తక్కువ ఉండరాదు.
9. వంట, స్నానము చేయు గదులలో సరియైన పొగ గొట్టములు ఏర్పాటు చేయవలెను.
10. డాబా ఇంటి యొక్క కప్పులందు ఇటుకలు సున్నముతో గోనూరా పెట్టి వాటిపైన రెండు వరుసలు సున్నముతో బిళ్ళ సెంకు ............ విరిగింపుటవల్ల కాని లేక రీయన్‌ఫోర్స్‌డు కాంక్రీటు వల్లగాని లేక సిమెంటుని ............ కట్టవలెను.